# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు




**జగ్గంపేట, 22 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శీను జగ్గంపేట శీను ఫ్యాన్స్ ప్రెసిడెంట్ గెద్దా బాబురావు ఆధ్వర్యంలో శనివారం జగ్గంపేట లో ఉన్న నాగేశ్వర థియేటర్ ఆవరణలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ రంగంలోనే కాకుండా పలు సేవా కార్యక్రమాల్లో కూడా మెగాస్టార్ చిరంజీవి తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో వీరాంజనేయ ఫిలిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ బూర్లు సాయి కంద్రోతు బుజ్జి నరేష్ మండపాక శ్రీరామ్ మొగలి గంగాధర్ కృష్ణ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూల్కల్ బస్సు కు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



**ఇబ్రహీంపట్నం, 22 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కట్టుబడిపాలెం తారకరామా ఎత్తిపోతల పథకం కాల్వలో బోల్తా కొట్టిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు స్కూల్ ముగించుకొని మరికొద్ది సేపట్లో విద్యార్థులు తమ తమ ఇళ్లకు చేరుకుంటాం అనుకున్న సమయంలో అనుకోకుండా ప్రమాదవశాత్తు అదుపుతప్పి స్కూల్ బస్సు కాలువలో బోల్తా కొట్టింది ఆ క్రమంలో బస్సులో సుమారు 24 మంది దాకా చిన్నారులు ఉన్నారు. ప్రమాద సమయంలో గట్టిగా కేకలు వేస్తున్న చిన్నారుల ఆక్రందనలు విన్న స్థానిక రైతులు స్థానికులు వెంటనే ఒక్కొక్క చిన్నారిని నీటిలో బోల్తా కొట్టిన బస్సులో నుండి బయటకు తీయడం జరిగింది ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రయాణం నష్టం జరగలేదు కానీ చిన్నారులకు మాత్రం చిన్నచిన్న స్వల్ప గాయాలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయటపడ్డ చిన్నారులు గజగజ వనికి పోతూ ఆ గ్రంధాలు చేస్తూనే ఉన్నారు జగించిన స్థానికులు వెంటనే చిన్నారులకు వైద్యా సేవలు అందించారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ కట్టుబడి పాలెం ప్రాంత వాసులు ఏమైంది అంటూ హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని స్థానిక ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం అందించారు వెంటనే స్పందించిన ఇబ్రహీంపట్నం సీఐ ఏ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చిన్నారులను సురక్షితంగా బయటికి తీశారు దీంతో ఒకసారిగా ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగాలు అసలు తరచూ ప్రమాదాలకు కారణం అవుతున్న స్కూల్ బస్సుల నిర్వహణ బస్సులో సాంకేతిక లోపాలు గుర్తించాలని రవాణా సంస్థ శాఖ అధికారులు ఇకనైనా మేల్కొని స్కూల్ బస్సుల నిర్వహణ బస్సుల సామర్థ్యం బస్సు యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లతో చిన్నారుల ప్రాణాలకు రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యాలను కోరారు. పట్టుమని 15 రోజులు గడవకముందే మరోసారి స్కూల్ బస్సు ప్రమాదాలకు గురి కావడం ఏంటి అనేక ప్రశ్నలు తల్లిదండ్రులలో ఉత్పన్నమవుతున్నాయి దీంతో పాఠశాలలకు తమ పిల్లలను బస్సులో ప్రయాణించాలంటే గడగడలాడిపోతున్నామంటూ చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా రవాణా శాఖ అధికారులు స్పందించి ప్రతి ఒక్క స్కూల్ బస్సు ఫిట్నెస్ సర్టిఫికెట్లతో నడిపించాలని తల్లిదండ్రులు కోరారు.

# కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తిస్థాయి నిధులు

## మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, 22 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కి పూర్తిస్థాయి నిధులు సేకరిస్తున్నట్లు తెలిపారు మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శనివారం మున్సిపాలిటీ 7వ డివిజన్ లో 15 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చైర్మన్ పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కట్టుబడి ఉన్నారని తెలిపారు. అభివృద్ధికి అవసరమైన నిధులను సమీపిస్తున్నారని అందులో భాగంగా డిఎంఎఫ్టి నిధులతో డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బసవ ఉమామహేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కరిమకొండ బాలాజీ, టిడిపి నాయకులు కుమ్మరి శ్రీనివాస రావు, చుట్ట కుదురు వాసు, నీలం జాన్ బాబు, కూరేటి చక్రవర్తి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఇంట వివాహ వేడుకలు

## స్వయంగా విచ్చేసి కాబోయే వధూవరులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు

**ఎల్.కోట, 22 ఆగస్టు 2027, భారత్ ప్రతినిధి న్యూస్ :** తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి నందమూరి, నారా కుటుంబాలతో కోళ్ల కుటుంబానికి ఉన్న అనుబంధం ఎనలేనిది. పార్టీ స్థాపన నాటి నుండి దివంగత మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు చూపిన నిబద్ధత, అందించిన సేవలు పార్టీ చరిత్రలో చిరస్మరణీయం. ఆనాటి నుండి మొదలైన ఈ ఆత్మీయ బంధం తరాలు మారుతున్నా మరింత పటిష్టంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి, కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్ ల కుమార్తె చి.ల.సౌ. కోళ్ల అస్మితానాయుడు, వరుడు చి. చప్ప ఎర్ని పవన్ మౌళిల వివాహం ఈ నెల 27న వైభవంగా జరగనుంది. ఈ శుభకార్యాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్.కోటలోని ఎమ్మెల్యే స్వగృహానికి స్వయంగా విచ్చేశారు.


**ఆత్మీయ పలకరింపులు – ఆశీర్వచనాల వర్షం**





ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాబోయే నూతన వధూవరులను ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రాకతో ఆ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం కోళ్ల అప్పలనాయుడు కుటుంబ సభ్యులందరితో కలిసి ముఖ్యమంత్రి చిరునవ్వుతో గ్రూప్ ఫోటో దిగారు. అధినేత స్వయంగా ఇంటికి వచ్చి శుభాకాంక్షలు తెలపడం పట్ల ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 20 సంవత్సరాల నుండి విద్యుత్తు లేక ఇబ్బందులు



**కొత్తవలస, 22 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలంలోని 12 వార్డ్ అభ్యర్థి గురజాడ వెంకటేష్ మంగళ వీధిలోని మిద్దిలో గత 20 సంవత్సరాల నుండి విద్యుత్తు లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అక్కడ ఉన్న ప్రజలు 12 వార్డ్ అభ్యర్థి జనసేన పార్టీ గురజాడ వెంకటేష్ ని విద్యుత్తు అడగడం జరిగింది. శనివారం జనసేన పార్టీ 12 వార్డ్ అభ్యర్థి పరిశీలించి సొంత ధనంతో విద్యుత్తు కాంతులు ఏర్పటు చేసామని అన్నారు. ఈ కార్య క్రమంలో జనసేన కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 4వ వార్షికోత్సవం









**కాకినాడ బ్యూరో, 22 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కాకినాడ జిల్లా సామర్లకోట బ్రౌన్ పేట, సుందర భవన్ బ్రాంచ్ కార్యాలయంలో సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ 4 వ మహోత్సవం ,యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొంగు సందీప్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయగోదావరి జిల్లాల వ్యాప్తంగా తరలివచ్చిన న్యూస్ ఛానల్ వ్యవస్థాపకులు, ప్రింట్ మీడియా వ్యవస్థాపకులు, రిపోర్టర్లతో కార్యాలయంలో సందడి వాతావరణం కొనసాగింది. ఈ సందర్భంగా యూనియన్ వ్యవస్థాపకులు కొంగు సందీప్ రాజు మాట్లాడుతూ జర్నలిస్ట్ వ్యవస్థలో విలేకరులందరూ సోదరా భావంగా ఉండాలని, ఒకరికొకరు సహకరించుకుంటూ సమైక్యంగా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. విలేకరులకు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ తరపున మా అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సమావేశం అనంతరం విలేకరులు, నాయకులు, స్నేహితులు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగు. సందీప్ రాజ్ ను దుస్సాలువ, పూలమాలలతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూస్ ఛానల్ వ్యవస్థాపకులు, ప్రింటి మీడియా వ్యవస్థాపకులు, ఉమ్మడి గోదావరి జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, రిపోర్టర్లు, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు రాయుడు మోజెస్ బాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమణ, వైయస్సార్సీపి సామర్లకోట బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసు, ఆప్తులు, మిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదంగా జరిగించారు.

# ఫైన్ ఆర్ట్ప్ విభాగంలో సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ను సందర్శించిన ప్రముఖులు



**గుంటూరు, 22 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ విభాగంలోని ఆర్ట్ గ్యాలరీ లో బి.ఎఫ్.ఏ. పూర్వ విద్యార్థిని కుమారి షేక్ రజియా ఏర్పాటు చేసిన సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ను పలువురు ప్రముఖులు సందర్శించారు. విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ డీన్, ఏఎన్యూ ఈసీ మెంబర్, సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ ఆచార్య తెనాలి స్వరూపరాణి ఎగ్జిబిషన్ను సందర్శించి, కుమారి షేక్ రజియా ప్రదర్శించిన కళాకృతులను పరిశీలించారు. ఆమె కళా ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని మంచి కళాకృతులను సృష్టించాలని ఆకాంక్షించారు. సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఏ.ఓ. సిస్టర్ టి.ఏ. ఎఫ్. చంద్ర ఎగ్జిబిషన్ను సందర్శించి కళాకారిణిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు పి. దేవకాంత్, వి. వీరయ్య, హిందీ విభాగం హెడ్ కాకాని శ్రీకృష్ణ పాల్గొన్నారు. ఎగ్జిబిషన్కు సందర్శకుల మంచి స్పందన లభించింది.

# నగరాన్ని స్వచ్ఛ గుంటూరు గా తీర్చిదిద్దుతాం : అదనపు కమిషనర్



**గుంటూరు, 22 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ప్రజల భాగస్వామ్యంతో గుంటూరు నగరాన్ని స్వచ్ఛ గుంటూరు గా తీర్చిదిద్దుతామని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఐ.కిషోర్ తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయాన్ని శుభ్రం చేసి, మొక్కలు నాటి తదుపరి ఉద్యోగులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరాన్ని స్వచ్ఛ, గ్రీన్ నగరంగా తీర్చిదిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అందుకు గృహాలలో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను తడి పొడిగా శాస్త్రీయంగా వేరు చేసి ప్రజారోగ్య కార్మికులకే ఇవ్వాలన్నారు. వ్యర్థాలను రోడ్ల మీద, డ్రైన్లు, ఖాళీ స్థలాల్లో వేయవద్దని, అలా వేసినచో దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తెలియచేశారు. నగర ప్రజలు తమ ఇంటి చుట్టు ప్రక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా నగర ప్రజలకు ప్లాస్టిక్ వాడుట వలన కలిగే అనర్థాలను వివరించి, వాటిని వాడకుండా చేయాలన్నారు. ప్రస్తుతం నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పై నిషేధం ఉన్నదని, కావున ప్రజలు వ్యాపారస్తులు సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడరాదనీ తెలియచేశారు. అదేవిధంగా నగర ప్రజలు పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని అధికారులు సిబ్బంది కూడా తమ తమ విభాగాలలో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావు, ఉపా సెల్ పిఓ సింహాచలం, ఏడిహెచ్ శాంతి, మేనేజర్ బాలాజీ బాష, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.2 లక్షల ఆర్థిక సహాయం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాదల చైతన్య



**గుంటూరు, 22 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** కామన్వెల్త్ క్లాసిక్ ఛ ఈక్విప్డ్ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్-2026లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్న యువ క్రీడాకారులు మదీర షానన్, బొల్లు లికిత, సంక కౌశిక్ లకు జనచైతన్య గ్రూప్స్ చైర్మన్ మాదల చైతన్య ఇచ్చిన మాట ప్రకారం రూ. 2,00,000లు ఆర్థిక సహాయంగా అందజేశారు. అంతర్జాతీయ వేదికపై భారతదేశం తరపున పోటీ పడనున్న ఈ యువ క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా మాదల చైతన్య క్రీడాకారుల పట్ల తన ప్రోత్సాహాన్ని, నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడం, వారి విజయయాత్రలో చేయూతనివ్వడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఏ క్రీడాకారుడి ప్రతిభకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కామన్వెల్త్ క్లాసిక్ ఛ ఈక్విప్డ్ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్-2026లో పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చి భారతదేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని మదీర షానన్, బొల్లు లికిత, సంక కౌశిక్ లకు మాదల చైతన్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, వారి కోచ్ సాయి రేవతి మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి, ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించిన మాదల చైతన్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోత్సాహం తమలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని, దేశానికి మంచి పేరు తీసుకురావడానికి మరింత కష్టపడి పోటీ పడతామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ యువ క్రీడాకారులకు చేయూతనిచ్చిన మాదల చైతన్య ప్రోత్సాహం వారికి మరింత స్ఫూర్తిని అందించింది.

